# న్యూ ఢిల్లీ లో జరిగిన హార్ట్ ఆఫ్ ఆసియా – ఇస్తాంబుల్ ప్రక్రియ లోని వ్యాపారం, వాణిజ్యం మరియు మదుపు CBM పై ప్రాంతీయ సాంకేతిక సముదాయ 8 వ సమావేశం

ఆగష్టు 07, 2017

ఈ రోజు న్యూ ఢిల్లీ లో నేతృత్వ దేశ హోదాలో, హార్ట్ ఆఫ్ ఆసియా – ఇస్తాంబుల్ ప్రక్రియ లోని వ్యాపారం, వాణిజ్యం మరియు పెట్టుబడి అవకాశాల పై ప్రాంతీయ సాంకేతిక సముదాయం యొక్క 8 వ సమావేశాన్ని భారత్ నిర్వహించింది.

సమావేశానికి ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ అఫ్ఘానిస్తాన్, విదేశీ వ్యహారాల మంత్రాలయం లోని ఆర్థిక సహకార విభాగ ఆక్టింగ్ డైరెక్టర్ జనరల్, Mr. హాసన్ సారూష్ మరియు భారత విదేశీ వ్యవహారాల మంత్రాలయం లో సంయుక్త కార్యదర్శి, డా. దీపక్ మిత్తల్ సహాధ్యక్షత వహించగా, 17 సభ్య దేశాల నుండి ప్రతినిధులు మరియు అజెర్బైజాన్, ఇరాన్, కిర్గిస్తాన్, పాకిస్తాన్, రష్యా, తజికిస్తాన్, టర్కి, తుర్క్మేనిస్తాన్, UAE, ఆస్ట్రేలియా, ఈజిప్ట్, జర్మని, ద UK, ద US, ద EU మరియు UN లతో సహా, మద్దతిస్తున్న అంతర్జాతీయ సంస్థల నుండి ప్రతినిధులు హాజరయ్యారు.

పాల్గొన్న సభ్యులందరూ ప్రాంతీయ సంపర్కాన్ని మరియు ఆర్థిక అనుసంధాన్ని ప్రోత్సహించటంలో అఫ్ఘానిస్తాన్ ఒక సహజమైన వంతెన గా వున్నదన్న అభిప్రాయాన్ని పంచుకున్నారు. అఫ్ఘానిస్తాన్ లో మరియు హార్ట్ ఆఫ్ ఆసియా ప్రాంతములో శాంతి మరియు స్థిరత నిలబెట్టి వుంచటానికి ఆర్థికాభివృద్ధి ఒక ముఖ్యమైన అంశమని ఏకీభవించారు. ఈ సందర్భంగా, అఫ్ఘానిస్తాన్ కేంద్రంగా, ట్రాన్సిట్ మరియు వాణిజ్యం అభివృద్ధి చేయటానికి మరియు నమ్మకమైన మరియు బలమైన కనెక్టివిటీ ని వాస్తవికం చేయటానికి కాను తీసుకోవలసిన అనేక చర్యలపై సభ్యులు అభిప్రాయాలు పంచుకున్నారు. దక్షిణ ఆసియా మరియు మధ్య ఆసియా ను కలపటానికి ప్రస్తుతం వున్న ట్రాన్సిట్ మరియు వాణిజ్య ఒప్పందాలను మరింత సమగ్రంగా మరియు కలుపుకొనే రీతి లోకి మార్చి వాటిని ఉత్తర దిశగా మరియు దక్షిణ దిశగా పెంచటం, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల (SMEs) వృద్ధి బలోపేతం మరియు మహిళా వ్యవస్థాపకత ద్వారా, ఆర్థికాభివృద్ధి లో మహిళల ప్రమేయం ఇంకా కస్టమ్స్ విధానాలను సులభతరం చేయడం వంటి సూచనలు వీటిలో వున్నాయి.

సభ్య దేశాల కొరకు, ప్రాంతీయ మార్కెట్లు, వాణిజ్య మరియు పెట్టుబడి అవకాశాల పై సమాచార మార్పిడి మరియు  వాణిజ్య సంస్థల మధ్య నెట్ వర్కింగ్ ను సులభతరం చేసేందుకు, FICCI సహకారం తో, ఒక వెబ్ పోర్టల్ అభివృద్ధి చేయాలన్న భారత్ చొరవ ను అందరూ హర్షించారు.  భారత్, అఫ్ఘానిస్తాన్ మరియు ఇరాన్ ప్రమేయంతో జరుగుతున్న చాబహార్ పోర్ట్, TAPI గ్యాస్ పైప్ లైన్, CASA-1000, TAT రైల్వే లైన్, లాపీస్ లజూలీ కారిడార్ ద్వారా  ట్రాన్సిట్ మరియు రవాణా అభివృద్ధి కొరకు తీసుకున్న చర్యలు సానుకూలంగా అంచనా వేయబడ్డాయి.  అఫ్ఘానిస్తాన్ సర్వత్ర అభివృద్ధి, స్థిరత మరియు శ్రేయస్సు కై ఇటువంటి కనెక్టివిటీ మరియు ఆర్థిక అనుసంధాన ప్రొజెక్టుల విలువ గురించి అన్నీ పక్షాలు అంగీకరించాయి.

భారత్  తీసుకున్న ద్వైపాక్షిక చర్యల విషయంలో, భారత్ మరియు అఫ్ఘానిస్తాన్ ల మధ్య ఇటీవలి స్థాపించబడ్డ ఎయిర్ ఫ్రైట్ కారిడార్  అఫ్ఘానిస్తాన్ రైతులకు దక్షిణ ఆసియా లోని మరియు ఆ పై దేశాల లోని పెద్ద మార్కెట్లకు త్వరిత మరియు నమ్మకమైన ప్రవేశాన్ని కల్పిస్తుందని అంటూ స్వాగతించారు. PPP పద్ధతిలో ప్రాజెక్టు అమలు మరియు WTO సంబంధిత అంశాలు, భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రాలయం మరియు వాణిజ్య విభాగం వారు గత కొద్ది నెలలుగా అందించిన శిక్షణ కార్యక్రమాలతో సహా, సామర్థ్య నిర్మాణం మరియు శిక్షణ అంశాలలో ఆఫ్ఘన్ అధికారులకు భారత్ అందించిన సహాయం కూడా సానుకూలంగా గుర్తించబడింది.

న్యూ ఢిల్లీ
ఆగష్టు 07, 2017